# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
30-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 40

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

- తనపై నమ్మకంతో డిజిపిగా నియమించినందుకు కృతజ్ఞతలు
- నేడు పదవీవిరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి
- 1న బాధ్యతలు తీసుకోనున్న ఆనంద్



2లో

## బెంగాల్లో ముగిసిన రెండోదశ పోలింగ్

- 90శాతం దాటిన పోలింగ్..మరింత పెరిగే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడి
- మళ్లీ తమదే అధికారం అన్న మమతా బెనర్జీ



# బెంగాల్‌లో హోరాహోరీ?

## బీజేపీకే ఎక్కువ విజయావకాశాలు



- తొలిసారి ప్రభుత్వాన్ని చేయనున్న కమలం పార్టీ!
- ఎగ్జిట్‌పోల్స్‌లో పలు సర్వే సంస్థల అంచనా
- అస్సాంలో కాషాయ పార్టీ హ్యాట్రిక్ విజయం
- తమిళనాడులో స్టాలిన్ కే మళ్లీ అధికార పీఠం
- కేరళలో పదేళ్ల తర్వాత మళ్లీ కాంగ్రెస్ కూటమికి పట్టం
- పుదుచ్చేరిలో మరోసారి ఎన్డీయేదే అధికారం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు దాదాపుగా ముందునుంచీ అందరూ ఊహించినట్టే రానున్నాయని తెలుస్తోంది. తమిళనాడులో డీఎంకే, కేరళలో కాంగ్రెస్ కూటమికి అధికారం దక్కనుండగా, అసోం, పుదుచ్చేరిలో మరోసారి బీజేపీ జెండా ఎగరనుంది. ఇక దేశవ్యాప్తంగా అందరి దృష్టి ఉన్న పశ్చిమ బెంగాల్ లో ఈసారి బీజేపీ కాషాయ జెండాను ఎగురవేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుధవారం ముగిసిన రెండో విడత పోలింగ్ అనంతరం పలు సర్వే సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ఈ విషయాన్నే చెబుతున్నాయి. దశాబ్దాలపాటు కమ్యూనిస్టుల పాలనలో, గత 15 ఏళ్లుగా తృణమూల్ కాంగ్రెస్ అధినాయకురాలు మమతా బెనర్జీ పాలనలో ఉన్న బెంగాల్ గడ్డపై తమ జెండాను ఎగరవేయాలన్న బీజేపీ లక్ష్యం ఈసారి దాదాపుగా నెరవేరినట్లేనని సర్వేలు పేర్కొంటున్నాయి. ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని వెల్లడించాయి.



2లో



## తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి

# కార్యాచరణ

- 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రకు సమస్యరాదు
- ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం
- అధికారలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కిషన్‌రెడ్డితో మాట్లాడి మహారాష్ట్రను ఒప్పించాలి
- ఉత్తమ్‌ను ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ

# కొరత లేదు

- కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రంలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

- 90 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం
- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- మిల్లులకు చేరిన 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

## పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు

### ఎంత సీనియర్ అయినా పట్టించుకోను

- ప్రజలకోసం పాటుపడుతూ..పార్టీ కోసం కష్టపడాల్సిందే
- దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి
- పార్టీ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు లోకేశ్ విశేష కృషి
- సామాన్య మహిళా కార్యకర్తకు పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించాం
- వచ్చే ఎన్నికల్లో ఇప్పటికన్నా రెట్టింపు ఓట్లు రాబట్టుకునేలా కృషి
- టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో చంద్రబాబు పిలుపు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర పురోగతికి కృషి చేసిన వారికే పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని తెలుగుదేశం అధ్యక్షుడు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీనియారిటీ ఉంటే పదవులు రావని,

2,8లో



## అధికారం రావడం..పోవడం రొటీన్ వ్యవహారం

- హామీలు గుప్పించి..ప్రజలను మోసం చేస్తున్న రేవంత్
- కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కెసిఆర్ ఆనాడే హెచ్చరించారు
- రేవంత్‌తో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు

2లో

# గల్లీ, ఢిల్లీ రాజకీయాలు తెలిసిన పార్టీ టిడిపి

- పడి లేచిన కెరటంలా ఎప్పుడూ ముందుకే
- తెలుగువారికి గౌరవం తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్
- ప్రపంచ పటంలో నిలిపిన వ్యక్తి చంద్రబాబు
- వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత అన్న లోకేశ్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** తెలుగుదేశం పార్టీకి గల్లీ పాలిటిక్స్ తెలుసు.. ఢిల్లీ పాలిటిక్స్ తెలుసునని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారమే ఎజెండగా ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని

8లో



# బెంగాల్‌లో హోరాహోరీ?

(మొదటి పేజీ తరువాయి)

బెంగాల్‌లో రెండో దశ ఎన్నికలు ముగియటంతో మొత్తం నాలుగు రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతం పుదుచ్చేరిలలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పర్వం బుధవారం పూర్తయ్యింది. దీంతో పలు మీడియా, సర్వే సంస్థలు ఎగ్జిట్‌పోల్స్‌ను విడుదల చేశాయి. అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని, తమిళనాడులో డీఎంకే పట్టు నిలుపుకొని వరుసగా రెండోసారి స్టాలిన నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, కేరళలో వామపక్ష కూటమి ఎల్డీఎఫ్ గద్దె దిగి.. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి పగ్గాలు చేపట్టనుందని తెలిపాయి. పుదుచ్చేరిలో మళ్లీ ఎన్డీఏ కూటమికే అధికారమని పేర్కొన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలుండగా మ్యాజిక్ ఫిగర్ 148. ఆ రాష్ట్రంలో బీజేపీ 142 నుంచి 150 సీట్ల వరకూ గెల్చుకొని మొట్టమొదటిసారిగా అధికారంలోకి రానుందని పలు సర్వే సంస్థలు తెలిపాయి. అయితే పీపుల్స్ పల్స్, జనమత సంస్థలు తృణమూల్ 177-205 సీట్లు గెలుచుకుని మళ్లీ అధికారంలోకి వస్తుందని తెలిపాయి. మరోవైపు, తమిళనాడులో మెజార్టీ ఎగ్జిట్‌పోల్స్ డీఎంకే కూటమి అధికారంలోకి వస్తుందని అంచనా వేశాయి. ఈ రాష్ట్రంలో మొత్తం సీట్లు 234 కాగా.. కనీస మెజారిటీ 118. డీఎంకే, మిత్రపక్షాలు 120-168 సీట్ల మధ్య గెలుచుకుంటాయని పేర్కొన్నాయి. అన్నాడీఎంకే, మిత్రపక్షాలు 60-100 సీట్ల వరకు గెలుచుకోవచ్చని వెల్లడించాయి. సినీనటుడు విజయ్ ప్రభావం పెద్దగా ఉండబోదని సర్వే సంస్థలు తేల్చిచెప్పాయి. విజయ్‌కు 20 స్థానాలలోపే దక్కుతాయని



పేర్కొన్నాయి. ఎనడీటీవీ -యాక్సిస్ మై ఇండియా సంస్థ మాత్రం విజయ్ నేతృత్వంలోని టీవీకే 98-120 సీట్లతో కింగ్‌మేకర్‌గా మారుతుందని, స్వయంగా అధికారంలోకి కూడా రావచ్చని తెలిపింది. కామాఖ్య ఎనలిటిక్స్ అనే సంస్థ కూడా 67-81 సీట్లతో టీవీకే కీలకపాత్ర పోషించనున్నట్లు తెలిపింది.

**కేరళలో పదేళ్ల తర్వాత కాంగ్రెస్**

మరో దక్షిణాది రాష్ట్రం కేరళలో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి అధికారంలోకి రానుందని దాదాపుగా అన్ని సర్వే సంస్థలూ తెలిపాయి. ఈ రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 140 కాగా అధికారం చేపట్టాలంటే కనీసం 71 గెల్చుకోవాలి. యూడీఎఫ్ 75-90 స్థానాలు గెలుస్తుందని, అధికార ఎల్డీఎఫ్ 49-68 స్థానాలకు పరిమితమవుతుందని సర్వే సంస్థలు అంచనా వేశాయి. బీజేపీకి మూడు నుంచి ఐదు సీట్లకు మించి రాకపోవచ్చని పేర్కొన్నాయి. ఇక కేంద్రపాలితప్రాంతం పుదుచ్చేరిలో (మొత్తం సీట్లు 30, మెజారిటీ సంఖ్య 16) ఎన్నార్సీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ముందంజలో ఉందని, అధికారం మళ్లీ ఆ కూటమిదేనని పలు సర్వే సంస్థలు వెల్లడించాయి. ఈశాన్య రాష్ట్రం అస్సాంలో బీజేపీ ప్రభంజనం వీస్తుందని అన్ని సర్వే సంస్థలూ తేల్చి చెప్పాయి. ఆ రాష్ట్రంలో 126 అసెంబ్లీ స్థానాలుండగా బీజేపీ 87-101 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేశాయి.

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఏమాత్రం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పెట్రోల్ డీజిల్ కొరతపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యెన్సర్లు విషయం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయొద్దన్నారు. నేతలు, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళంలో పడొద్దన్నారు. తొందరపడి పెట్రోల్,డీజిల్ ను ఇండ్లలో నిల్వ ఉంచుకోవద్దన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. రాష్ట్రంలో ప్రజల అవసరాలకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. తెలంగాణలో రోజుకు 6వేల 400 కిలో లీటర్ల పెట్రోల్ అవసరం ఉండగా.. ఈ రోజు 10వేల 300 కిల లీటర్ల పెట్రోల్ సప్లయ్ జరిగిందన్నారు. డీజిల్ 8వేల కిలో లీటర్ల అవసరం ఉండగా..19వేల 300 కిలో లీటర్ల సప్లయ్ చేశామన్నారు. అమెరికా , ఇరాన్ యుద్ధం కారణంగా పెట్రోల్ డీజిల్ దిగుమతిలో కొంత సమస్య ఏర్పడింది వాస్తవమే.. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో దేశంలోగానీ, రాష్ట్రంలో గానీ పెట్రోల్ డీజిల్ కొరత లేదన్నారు. 88 శాతం చమురు ఉత్పత్తులను ప్రపంచ దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం..మనకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారు కిషన్ రెడ్డి. ఒకవేళ స్టాక్ లేకపోతే పజలకు చెప్తాం.. కావాలనే ప్రతిపక్ష నేతల రేట్లు పెరుగుతాయనిప్రచారం చేస్తున్నారు వారిమాటల నమ్మొద్దన్నారు. రాహుల్ గాంధీ లాంటి ప్రతి పక్ష నేతలు రాజకీయ నేతలు చేస్తున్న పానిక్ కామెంట్లతో ప్రజలు గందరగోళానికి గురవతున్నారు. పెట్రోల్, డీజిల్ ను ఇండ్లలో స్టాక్ పెట్టుకుంటున్నారు.. అసలే ఎండాకాలం ఇది మంచిది కాదని కిషన్ రెడ్డి ప్రజలకు సూచించారు.

# సీఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉన్న సీవీ ఆనంద్, ఇప్పుడు రాష్ట్ర పోలీస్ బాస్ గా పగ్గాలు చేపట్టడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా విధులు నిర్వహించాలని సూచించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ (1991 బ్యాచ్)ను డీజీపీగా నియమిస్తూ సీఎస్ కే.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్30న పదవీవిరమణ పొందనున్నారు. ఈ క్రమంలోనే మే 1న సీవీ ఆనంద్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారుల్లో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి. ఇటీవలే యూపీఎస్సీ డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపిన విషయం తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రా పేర్లు ఉన్నాయి. అయితే ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ కావడంతో డీజీపీ హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్(-హెచ్‌ఓపీఎఫ్)గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి డీజీపీలు నియమితులైన అందరూ తొలుత ఇంచార్జి డీజీపీగాలు బాధ్యతలు నిర్వహించగా.. సీవీఆనంద్ మాత్రం పూర్తిస్థాయి డీజీపీగా నియమితులు కావడం గమనార్హం. డీజీపీగా 2028 జూన్ వరకు సీవీ ఆనంద్ కొనసాగనున్నారు.

# రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ

**పర్యాటకశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలని ఉన్నతాధికారులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన పర్యాటక మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త శోభను తీసుకొచ్చేందుకు పలు అంశాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చించారు. హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివరిలో నవంబర్ లేదా డిసెంబర్‌లో వీటిని నిర్వహించేందుకు ప్లాన్ చేయాలని సూచించారు. రాష్ట్రంలోని కీలక పర్యాటక కేంద్రాల్లో వారాంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. సోమశిల, రామప్ప, యాదాద్రి ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గోల్కొండ, తారామతి బరాదరిలలో జరుగుతున్న పనులపై ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల ఏర్పాట్లపై రాజీ లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, టెంట్లు, గ్లాస్ హౌస్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రహదారి పక్కన విశ్రాంతి కేంద్రాలు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రతి టూరిజం ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారులను నియమించాలన్నారు.

# తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు. అధికారులు సూచించిన ప్రతిపాదనలను సిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్టులు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్టులు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులతో భేటీ అయ్యారు.

# అధికారం రావడం..పోవడం రొటీన్ వ్యవహారం



(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అధికారం రావడం పోవడం రొటీన్‌గా జరిగే తంతు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించడం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాయినింగ్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. అధికారం తమకు కొత్తేం కాదని వెల్లడించారు. మొన్ననే తమ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుందని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతోపాటు బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయని చెప్పారు. అధికారంలోకి రాకుంటే కొంపలు అంటుకుపోతాయి అనుకోవద్దని నేతలకు సూచించారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడకండి ఆగమై ఓటు వేయకండి అని కేసీఆర్ కల్వకుర్తిలో చెప్పిన మాటలను గుర్తు చేశారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చే సమయంలో ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు.. పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారు అంటూ అడిగారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధు మాత్రం కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలని ప్రజలకు సూచించారు. చాలా నియోజక వర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు ఈ ఎమ్మెల్యే మాకొద్దు అనుకుని తమ ఎమ్మెల్యేలను ఓడగొట్టారని కేటీఆర్ అన్నారు. అలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని తెలిపారు. తర్వాత మనకు చాలా షాక్‌లు తగిలాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఆ తర్వాత కేసీఆర్‌కి రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు. ఇక రేవంత్ రెడ్డి మీద నాకు గెట్టు పంచాయతీ లేదు. ఇంకా వేరే గొడవ ఏమీ లేదు. కానీ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వాళ్లు జనాలను మోసం చేశారు. అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోతుందని కేసీఆర్ చెప్పారు. కానీ మనం వినలేదు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించాం. మన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతాడని క్లియర్‌గా చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలా మంది జనాలు భావించారని కేటీఆర్ వివరించారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు

సిన్సియార్టీతో పనులు చేసేవారిని ఆదరిస్తామని అన్నారు. తనకు అత్యంత దగ్గర వారైనా కప్పు కాఫీ ఇచ్చి పంపుతానే తప్ప, పార్టీ పదవులు అప్పగించి తప్పు చేయనని స్పష్టం చేశారు. తాను గుడ్డిగా ఎవరికీ బాధ్యతలు అప్పగించనని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేవారినే ప్రోత్సహిస్తానని చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు. బలమైన కేడర్ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. దేశంలో టీడీపీలాగా క్రమశిక్షణ కలిగిన పార్టీ ఎక్కడా లేదని అభిప్రాయపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగాచంద్రబాబు మాట్లాడుతూ..'కార్యకర్తే అధినేత అనే మన సిద్దాంతాన్ని ఆచరణలో చూపిద్దాం. లోకేష్ పార్టీలో ప్రక్షాళన తెచ్చి కార్యకర్తలకు బీమా కల్పించారు. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ మనం బలపడాలి. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ రావాలి. అన్ని సమీకరణలు చూసి కార్యవర్గాన్ని ఎంపిక చేశాం. సీనియారిటీ, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ చూసి పదవులకు ఎంపిక చేశాం. 4 దశాబ్దాలుగా కమిటీలను నియమిస్తున్నాం. కానీ, ఇంతవరకు ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. సీనియర్లను గౌరవిస్తూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం. ఒక మండల పార్టీ నేతను పొలిట్ బ్యూరో మెంబర్‌ను చేశాం. సామాన్య కార్యకర్తలకు పార్టీలో పదవులొచ్చాయి' అని అన్నారు. ఒక్క ఓటమితోనే రాజకీయ పార్టీలు చాపచుట్టేస్తున్నాయి. గెలిచినా.. ఓడినా.. సగర్వంగా ఎగిరే జెండా పసుపు జెండా. 44 ఏళ్లలో అనేక సంక్షోభాలు, సవాళ్లను చూశాం. పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో అధికంగా రావాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తే అధినేత అనేది మన సిద్దాంతం.. ఆచరణలో చేసి చూపించాం అని చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలే అసలు బలం అని పేర్కొన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మెలేస్తారని, ఎవరికీ తలవంచరని అన్నారు.

# బెంగాల్లో ముగిసినరెండోదశ పోలింగ్

**కోల్‌కతా, (క్రైమ్ మిర్రర్):** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ముగిసింది. 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. అయితే 6 గంటల లోపు క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం ఈసీ కల్పించడంతో పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది. పోలింగ్ సందర్భంగా చెదురుమదురు హింసాత్మక సంఘటనలు చేటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఓటింగ్ ఆలస్యంగా మొదలైంది. పలుచోట్ల బిజెపి, టిఎంసి కార్యకర్తలు ఘర్షణలకు దిగారు. అయితే సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండడంతో పెద్దగా ఘర్షణలు చోటు చేసుకోలేదు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటేశారు. ఎండలను సైతం లెక్కచేయకుండా పోలింగ్‌లో పాల్గొన్నారు. కాగా, పోలింగ్ పూర్తయిన వెంటనే టీఎంసీ గెలుపుపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. తమకు అందిన సమాచారం ప్రకారం బీజేపీ బెంగాల్‌లో ఓటమి చవిచూడనుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో టీఎంసీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని తెలిపారు. దీనికి ముందు తాను అభ్యర్థిగా నిలబడిన భవానీపూర్ నియోజకవర్గంలో తన ఓటు హక్కును మమతా బెనర్జీ వినియోగించుకున్నారు. సీఆర్‌పీఎఫ్, కేంద్ర బలగాలపై నిప్పులు చెరిగారు. ఒక్క పోలింగ్ బూత్‌కు కూడా సురక్షితంగా లేదన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లు సీఆర్‌పీఎఫ్ గుప్పిట్లోకి వెళ్లిపోయాయని, ఎక్కడా కూడా రాష్ట్ర పోలీసులు బూత్ వద్ద కనిపించలేదని చెప్పారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 30-4-2026


# ఆర్టీసీ సమ్మె విరమణపై హర్షం

## యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్

**చౌటుప్పల్,ఏప్రిల్ 29,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ లో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తాను అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్



పాల్గొని మాట్లాడుతూ.. ఆర్టీసీ నేతలు సమ్మె విరమణకు ముందుకు రావడం ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నేతలకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ యొక్క కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ యాదవ్, మండల కమిటీ కార్యదర్శులు పబ్బతి వెంకటేష్, ఆవుల రాజు, వర్కల రాము , చింతల శివ, యువజన కాంగ్రెస్ నాయకులు పన్నాల మధుసూధన్ రెడ్డి,మొగుదాల వెంకటేష్, చింతకింది గణేష్,యాట సంతోష్,సురకంటి బాలకృష్ణ రెడ్డి, సందగళ్ల కిరణ్, దుబ్బాక ఆకాష్ రెడ్డి, రాచకొండ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# తిర్మలాపూర్‌లో భూ భారతీ--రీ సర్వే అవగాహన సదస్సు

## రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్యే కాలే యాదయ్య



**క్రైమ్ మిర్రర్ షాబాద్ :** షాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామంలో భూ భారతీ -- భూ సర్వే (రీ-సర్వే) కార్యక్రమంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రీ-సర్వే కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. రీ-సర్వే ద్వారా ప్రతి రైతు తన భూమి హద్దులు స్పష్టంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని, భూములపై పూర్తి హక్కులు రికార్డుల్లో నమోదు అవుతాయని తెలిపారు. దీని వలన సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలు గణనీయంగా తగ్గిపోతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పాత రికార్డులు, స్పష్టతలేని సర్వే వివరాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొత్త సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిర్వహించే రీ-సర్వే ద్వారా ఖచ్చితమైన భూసర్వే జరుగుతుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వంతో సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే భూ సర్వే ప్రక్రియలో ఎటువంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించాలని, తప్పుడు సమాచారం నమ్మి గందరగోళానికి గురికావద్దని సూచించారు. ప్రభుత్వం పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా అధికారులు భూ రీ-సర్వే విధానం, నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాలు వంటి అంశాలను వివరించి ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.




### పది ఫలితాలలో మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల చెరువుమాదారం విద్యార్థినిలు అద్భుత విజయం

**34 మంది విద్యార్థినిల కు 500 పైగా మార్కులు**

**26 మంది విద్యార్థినిల కు 400 పైగా మార్కులు ..100% ఉత్తీర్ణత**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా చెరువుమాదారం మహాత్మాజ్యోతిభపూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు బుధవారం రోజు వెల్లడించిన పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయం సాధించారు 61 మంది విద్యార్థులకు 61 మంది విద్యార్థినిలు ఉత్తీనులై 100% ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ భాగం శ్రావణి వెల్లడించారు. మార్కులు 565,563, 562, 560, 558 , ఇలా 34 మంది 500 పైగా మార్కులు సాధించారు 26 మంది 400కు పైగా మార్కులు సత్తా చాటారు తమ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాణించడం పట్ల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు .

# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ విజేత కరీంనగర్

**అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో రంగారెడ్డి పై ఘనవిజయం**

**క్రీడాకారులకు వసతులు కల్పన: మంత్రి వివేక్ వెంకటస్వామి**



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్) :** స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నాలుగు రోజులుగా జరిగిన అస్మిత ఖేలో ఇండియా అండర్-16 బాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు విజేతగా నిలిచింది. బుధవారం జరిగిన ఫైనల్లో స్పోర్ట్స్ స్కూల్ రంగారెడ్డి జట్టును 1-0 తేడాతో ఓడించి చాంపియన్షిప్‌ను కైవసం చేసుకుంది. ఉదయం జరిగిన తుది పోరులో ఇరుజట్లు ఆరంభం నుంచే గోల్ కోసం తీవ్రంగా శ్రమించాయి. అయితే కరీంనగర్ క్రీడాకారిణులు అద్భుత ప్రతిభ కనబరిచి కీలక సమయంలో గోల్ సాధించి విజయం దక్కించుకున్నారు. ఒక్క గోల్ తేడాతో రంగారెడ్డి జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ టోర్నమెంట్‌లో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానం సాధించగా, స్పోర్ట్స్ స్కూల్ రంగారెడ్డి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. అదిలాబాద్, నిజామాబాద్ జట్లు సంయుక్తంగా తృతీయ స్థానాన్ని దక్కించుకున్నాయి. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల్లో పట్టుదల, క్రమశిక్షణ, గెలవాలనే తపన పెంపొందిస్తాయని అన్నారు. ఇవి భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. అస్మిత వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ, సింగరేణి ప్రాంత క్రీడాకారులకు జాతీయస్థాయి గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడాకారుల సౌకర్యార్థం ఠాగూర్ స్టేడియంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. టర్ఫ్ వికెట్ నిర్మాణానికి రూ.10-12 లక్షలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. లైటింగ్ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు క్రీడాకారుల వసతి కోసం రెండు గదులు, ఆధునిక టాయిలెట్ సౌకర్యాలు త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, డివైసిఎంఓ డా. మధుకర్, సీఐ రమేష్, స్థానికఎస్సై శ్రీధర్,డీసీసీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, క్రీడాకారులు, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాట మళ్లీ డిఎంకెదే అధికారం

**విజయ్ పార్టీ ప్రభావం స్వల్పమే**

**విపక్షానికే పరిమితం అవుతున్న అన్నడిఎంకు కూటమి**

న్యూఢిల్లీ,ఏప్రిల్: తమిళనాడులో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే మరోసారి సత్తా చాటబోతోందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేశాయి. ముక్కోణపు పోరులో స్టాలిన్ నేతృత్వంలోని కూటమి విజయ దుందుభి మోగించనుందని అంచనా కట్టాయి. భాజపాతో జట్టుకట్టి బరిలో దిగిన అన్నాడీఎంకేకు మరోసారి నిరాశ తప్పదని సర్వేలు అభిప్రాయపడ్డాయి. సినిమాల నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ పార్టీ టీవీకేకి రెండంకెల సీట్లు రావొచ్చని, అయితే, మూడో స్థానానికే పరిమితమని మెజారిటీ సర్వేలు అంచనా వేశాయి. 234 స్థానాలకు గానూ ఏప్రిల్ 23న తమిళనాడులో పోలింగ్ జరిగింది. అధికారం చేపట్టాలంటే 118 స్థానాలు అవసరం. మెజారిటీ సర్వేలు డీఎంకే అధికారం రావొచ్చని అంచనా వేశాయి. అయితే ఎన్డీటీవీ- యాక్సిస్ మైఇండియా కలిసి నిర్వహించిన సర్వే మాత్రం విజయ్ నేతృత్వంలోని టీవీకేకు అందరి కంటే ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది.

# మోడీ సభ పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్,ఏప్రిల్ 29 : మే 10న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం చేసినట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు వెల్లడించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్‌కు వస్తున్నారు.





## పదోతరగతి ఫలితాల్లో గాంధీజీ ప్రభంజనం

చండూరు, క్రైమ్ మిర్రర్: పరీక్ష ఏదైనా ఫలితాల్లో చండూరు గాంధీజీ మేటి అని నిరూపిస్తూ వస్తోంది. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 588/600 మార్కులతో చండూరు మండల మొదటి ర్యాంకు ను గాంధీజీ పాఠశాలకు చెందిన కె.దీక్షిత సాధించింది. చండూరు సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## "పది" ఫలితాల్లో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్) :** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరపు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ దీపా జోషి తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు మొత్తం 94 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 94 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పి. స్పందన 547/600, జి. శివతేజ 545/600,ఇ. వైష్ణవి 540/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ శుభాకాంక్షలు తెలియజేశారు. కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు.

# ప్రభుత్వ పరమైన హైదరాబాద్ మెట్రో

**వందశాత్ షేర్ల బదిలీ పూర్తి**

హైదరాబాద్,ఏప్రిల్ 29 : హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ పరమైంది. ఎల్ అండ్ టీతో షేర్ల కొనుగోలు ఒప్పందం పక్రియ పూర్తయ్యింది. రూ.1,461.47 కోట్ల విలువైన వంద శాతం షేర్ల బదిలీ జరిగింది. ఈ ఒప్పందంపై హెచ్ఎంఆర్ఎల్ తరఫున ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టీ లిమిటెడ్ తరఫున డీకే సేన్, ఎల్అండ్‌టీ మెట్రోరైలు హైదరాబాద్ లిమిటెడ్ తరఫున కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు. వాస్తవంగా మార్చి 31ని మెట్రో స్వాధీన తేదీ అనుకున్నప్పటికీ.. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం మంజూరు ఆలస్యం కావడంతో గడువును ఏప్రిల్ 30కి పొడిగించారు. ఎల్ అండ్ టీ, మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ సంస్థ 2017 నవంబర్ నుంచి మూడు కారిడార్లలో మొత్తం 69 కిలోమీటర్ల నెట్‌వర్క్‌తో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-ఎను నిర్వహిస్తోంది. మెట్రోలో ప్రస్తుతం రోజుకు సుమారు 4.50 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఫేజ్-ఎను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఫేజ్-ఎ, ప్రతిపాదిత ఫేజ్-ఎఎ నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, సేవల అమలు సులభతరమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు

**టీమ్ స్పిరిట్ వల్లనే రాష్ట్రానికి పెట్టుబడులు**

**మంత్రులు, అధికారులకు నేడు బాబు విందు**

అమరావతి,ఏప్రిల్ 29 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డును అందుకున్న నేపథ్యంలో కేబినెట్ మంత్రులు, ప్రభుత్వంలోని పలు శాఖల కార్యదర్శులు, వివిధ విభాగాల అధిపతుల(హెచ్ఓడీ)కు సీఎం చంద్రబాబు విందు ఇవ్వనున్నారు. గురువారం రాత్రి సీఆర్డీఏ కార్యాలయంలో వీరందరికి సీఎం చంద్రబాబు విందు ఇవ్వనున్నారు. తనకు వచ్చిన ఈ అవార్డు రాష్ట్రానికి, ప్రభుత్వానికి వచ్చిన గుర్తింపు అని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. టీమ్ ఏపీ స్పిరిట్‌తో పని చేయడం వల్లే.. అందరి సహకారం, భాగస్వామ్యంతో ఈ అవార్డు వచ్చిందని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రులు, అధికారులను మోటివేట్ చేసేందుకు, వారి సహకారానికి ధన్యవాదాలు తెలిపేందుకు వారిని ఈ డిన్నర్‌కు ఏపీ సీఎం ఆహ్వానించారు. డిన్నర్ విత్ విన్నర్స్ పేరుతో మంత్రులు, సెక్రటరీలు, హెచ్‌వోడీలకు ఇప్పటికే సీఎం చంద్రబాబు పేరుతో ఆహ్వానాలు వెళ్లాయి. ఃరాజధాని అమరావతిలోని సీఆర్డీఏ కార్యాలయంలో గురువారం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో అధికారం చేపట్టిన ఈ 22 నెలల్లో సాధించిన విజయాలు.. రానున్న 38 నెలల్లో నిర్దేశిరచుకున్న లక్ష్యాలపై అధికారులతో చర్చించి ఉత్సాహపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 గురువారం 30-4-2026

# బీరోలు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

తాహాశీల్దార్ కి వినతి పత్రం ఇస్తున్న బాధితుడు కుటుంబ సభ్యులు

పెట్రోల్ అయిపోయిందని రోడ్డుకు అడ్డంగా కనపడని వైరు కట్టిన బంకు యజమాని ప్రయాణికుని మెడకు తగిలి తీవ్ర గాయాలు

పెట్రోలు బంకు యజమానిపై తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లూథర్ విల్సన్ కు ఫిర్యాదు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలంలో గత మూడు రోజుల క్రితం బీరోలు దగ్గర ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు పెట్రోల్ అయిపోయిందని చెప్పుతూ యజమాని రోడ్డుకు అడ్డంగా ఒక వైర్ కట్టివుంచాడు.ఆ వైర్ స్పష్టంగా కనిపించకపోవడంతో, పెట్రోలు పోయించుకోవడం కొరకు వెళ్లిన ప్రయాణికుడు నందిపాటి ఉపేందర్ మెడకు వైరు తగిలి ప్రమాదనికి గురి అయ్యాడుఈ ఘటన పూర్తిగా పెట్రోల్ బంక్ యజమాని నిర్లక్ష్యం వల్ల జరిగిందని 27వ తారీకు మండల పోలీస్ అధికారి కి అతని మీద కేసు పెట్టడం జరిగింది బుధవారం 29వ తారీకు స్థానిక తహశీల్దార్ కుటుంబ సభ్యులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బాధితులకు అండగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ తాహాశీల్దారుకు వినతి పత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా రోడ్డుకు అడ్డంగా వైర్ కట్టడం చాలా ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం.ఈ ఘటనపై దర్యాప్తు చేసి సంబంధిత పెట్రోల్ బంక్ యజమానిపై తగిన



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. తాహాశీల్దారు కి వినతిపత్రం ఇవ్వటం జరిగిందని యజమాని పై క్రిమినల్ కేసు పెట్టాలని ఘటనకు పూర్తి బాధ్యత యజమాని వహించాలని పెట్రోల్ బంకుపై ఉన్నతాధికారులు పరిశీలన చేసి అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బాధితుడికి జరిగిన నష్టానికి న్యాయం చేయవలసిందిగా బంకు యజమాని పై చర్యలు తీసుకోవాలని అవసరమైతే బంకును సీజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమం లో గొర్రెపాటి వీరాస్వామి, రామకృష్ణ, గురవయ్య, యల్లయ్య, మహేష్, ఉప్పయ్య, బూబా, తదితరులు పాల్గొన్నారు.

## సాయి లత మోడల్ స్కూల్ విద్యార్థినికి 593 మార్కులు

**విద్యార్థిని అభినందించి సత్కరించిన పాఠశాల యాజమాన్యం**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్)** పదవ తరగతి ఫలితాలలో షాపూర్ నగర్ లోని సాయిలత మోడల్ స్కూల్ విద్యార్థిని భవ్య శ్రీ 593 మార్కులు సాధించి కుత్బుల్లాపూర్ మండలంలో టాప్ ర్యాంకర్ గా నిలిచింది. మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన వై భవ్య శ్రీ ని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. మండలంలోని మొదటి స్థానంలో రావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ జనార్ధన్ దయాకర్ హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థిని 600 మార్కులకు 593 మార్కులు రావడం గర్వకారణంగా ఉందన్నారు. పదవ తరగతి పరీక్షలకు తమ పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు హాజరు కాగా 35 మంది ఉత్తర సాధించడం గొప్ప విజయం అన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను చేపట్టాలి

**పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్) :** పాపిరెడ్డి నగర్ లో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. ఇటీవల ప్రారంభమైన డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం జలమండలి డిజిఎం శ్రీనివాస రాజు, మేనేజర్ అనిల్ తదితరులతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో కే. యాదగిరి, పి.శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యు.జి. డి సూపర్వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు







**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల:** ప్రజా పాలన -- ప్రగతీ ప్రణాళికలో భాగంగా ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ తెలంగాణ తరఫున చేవెళ్ల డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీమ్స్ ఇంచార్జ్ బి శ్యాంసుందర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి సామాజిక సంక్షేమం, బాలల హక్కులు, బాలల రక్షణ, లింగ వివక్షత, స్త్రీ ద్వేషం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. "ప్రతి చిన్నారి రక్షణ మనందరి బాధ్యత" అనే సందేశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు.షీ టీమ్స్ ఎస్సై శ్యాంసుందర్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై ఎలాంటి అనుచిత ప్రవర్తన జరిగినా సహించబోమని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నంబర్లకు, సైబర్ నేరాల కోసం 1930కు, బాలల సమస్యల కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈవ్‌టీజింగ్ ఘటనలు చోటుచేసుకున్నప్పుడు చేవెళ్ల షీ టీమ్ నంబర్ 8712663673కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.అలాగే ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేశారు. ఎల్పిజి గ్యాస్ బుకింగ్, కేవైసీ అప్‌డేట్, ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్ల పేరిట మోసగాళ్లు దగా చేస్తున్నారని, ఫేక్ వెబ్‌సైట్లు, ఓటీపీ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ గేమ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికలపై గుర్తు తెలియని వ్యక్తులతో సంభాషణలకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని సూచించారు.ఇంకా తల్లిదండ్రులు తమ పిల్లలకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటేశం, సిబ్బంది, షీ టీమ్ సభ్యులు మల్లేష్, జ్యోతి, వైద్యనాథం తదితరులు పాల్గొన్నారు.

## "పది" ఫలితాల్లో ఎంజేపీటీ విద్యార్థుల విజయకేతనం







**చౌటుప్పల్, ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ గురుకుల విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరపు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ బి శిరీష రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ఎంజేపీటీ హైదరాబాద్ చార్మినార్ కు చెందిన విద్యార్థులు మొత్తం 66 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 61 మంది విద్యార్థులు 92.4% ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించారని, అలాగే హైదరాబాద్ ముషీరాబాద్ కు చెందిన విద్యార్థులు 64 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 58 మంది విద్యార్థులు 90.6% ఉత్తీర్ణతతో ఉత్తమ సాధించినట్లు ప్రిన్సిపాల్ శిరీష రెడ్డి తెలిపారు. చార్మినార్ విభాగం నుంచి కుర్వ మల్లేష్ 578/600, తొలిచుక్క విగ్నేష్ 558/600, పెంబర్తి అక్షిత్ 554/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ముషీరాబాద్ విభాగంలో కే ప్రకాష్ 516 /600, కే పవన్ కుమార్ 512 /600, వి అదే విష్ణు 497/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు.

## చైన్ స్నాచింగ్ నిందితుడు అరెస్ట్... బంగారు నగలు స్వాధీనం



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 29: పట్టణంలో వృద్ధ మహిళ మెడలోని బంగారు ఆభరణాలు లాక్కుని పారిపోయిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి, అతని వద్ద నుంచి నగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు.బుధవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 27 రాత్రి రెడ్డి కాలనీ సాంప్రదాయ హోటల్ సమీపంలో ఇద్దరు మహిళలు నడుచుకుంటూ వెళ్తుండగా, నిందితుడు వెనక నుంచి వచ్చి ఒక మహిళ మెడలో ఉన్న పుస్తెలతాడు, పగడాల బంగారు గొలుసులను లాగేసుకుని పారిపోయాడన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, పట్టణంలోని సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామానికి చెందిన జాజం గోపీచంద్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, నేరానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు వెల్లడించారు. మూడు సంవత్సరాల క్రితం మిర్యాలగూడకు వచ్చిన నిందితుడు కూలీ పనులు చేస్తూ, ఇటీవల బాపూజీనగర్‌లోని వాటర్ ప్లాంట్‌లో వాటర్ ఆటో నడుపుతూ చెడు అలవాట్లకు బానిసైనట్లు తెలిపారు. కారును అద్దెకు తీసుకుని నడుపుతూ ప్రమాదంలో దెబ్బతినడంతో, దాని మరమ్మతులకు డబ్బులు సమకూర్చేందుకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని భావించి చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిందితుడి వద్ద నుంచి బంగారు పుస్తెలతాడు, పగడాల గొలుసు, పల్సర్ బైక్, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితుడిని స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.ఈ సమావేశంలో వన్‌టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మెరుగైన ప్రతిభ ఎస్సెస్సీ ఫలితాల్లో రికార్డు మార్కులు

**ఉపాధ్యాయుల మార్గదర్శకంతో అద్భుత ఫలితాలు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ఎస్సెస్సీ ఫలితాల్లో సూరారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. పరిమిత వనరుల మధ్య చదువుతూ కూడా తమ ప్రతిభను చాటుతూ అగ్రస్థానాలను సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఈ ఫలితాల్లో కే. వర్షిత (542 మార్కులు) అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఆమె తర్వాత పీ. రంజిత్ (524 మార్కులు) ద్వితీయ స్థానంలో నిలవగా, ఎం. సంపూర్ణ (509 మార్కులు) తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. అలాగే జె. అంజనేయులు (503), జి. రస్మిత (502), ఎం. అనుశ్రీ (501), చి. కావ్య (498), ఎన్. మహంతి (497), జె. శివ భరత్ (489), జె. సుష్మిత (488), వి. అక్షేయ (484), ఐ. రాజేశ్వరి (479), ఓకిరిషా (477) మరియు మనోజ్ (471) మార్కులతో మంచి ఫలితాలు సాధించారు. విద్యార్థుల ఈ విజయానికి ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకంగా మారిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని మరింత పెంచాయని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.స్థానిక ప్రజలు, విద్యా వేత్తలు ఈ విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మా ప్రియ నటుడు తాజుద్దీన్ కు జన్మదిన శుభాకాంక్షలు

**జులుం తెలుగు మూవీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఎన్. మహమూద్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** త్వరలో మీ ముందు రాబోతున్న మన ఇండియన్ ఫిల్మ్ మేకర్స్"ఆర్ కే బ్లాక్ బస్టర్ ప్రొడక్షన్ హౌస్" తెలుగు సినిమా" జులుం " లో ఒక అద్భుతమైన పాత్రను పోషించిన మనం ఖమ్మం వాసి అయినా తాజుద్దీన్ కు జులుం తెలుగు మూవీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఎన్. మహమూద్ (అదీబ్ నజీర్ ) శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అలాగే మరెన్నో మంచి మంచి పాత్రలు పోషించాలని ఆకాంక్షించారు . ఈ మూవీలో జాన్ డాన్" అనే నెగెటివ్ పాత్ర పోషించి అందరి మన్నెలు పొందాడని అన్నారు . ఈ కార్యక్రమంలో సినీ నటులు రమణారెడ్డి , ఛాయాదేవి , రేణు రెడ్డి , మహమ్మద్ గౌస్ , రాజేష్ రావు , సికందర్ , బాలాజీ , నరేష్ తదితరులు పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు .

## 4 ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. నూతనకల్ ఉన్నత పాఠశాలకు చెందిన వర్షిత 566 మార్కులు, పెదనెమిల హైస్కూల్ కు చెందిన పల్లవి 560, వెంకేపల్లి హైస్కూల్ కు చెందిన ఎం శ్రీవాణి 560 మార్కులు, నూతనకల్ హై స్కూల్ బి సౌమ్య 558 మార్కులు, ఎర్రపాడు హైస్కూల్ నుండి కే గాయత్రి 556 మార్కులు సాధించారు.మండలంలోని పెదనెమిల,మిర్యాల, తాళ్ళ సింగారం ఉన్నత పాఠశాలలు, గుండ్ల సింగారం కేజీబీవీ పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు.





# "పది" ఫలితాల్లో "ట్రినిటి"విద్యార్థుల విజయ దుందుభి

- విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేత..
- విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు...
- మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు
- చైర్మన్ కేవీపీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల



**చౌటుప్పల్, ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినీటి పాఠశాలకు చెందిన విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరపు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన పదవ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం132 మంది విద్యార్థులకు 132 విద్యార్థులు పాసై 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆమనగంటి సిరి రెడ్డి, ముత్తిరెడ్డి వైష్ణవి లకు 575/600 మార్కులు, డి.పావని,కే వర్షిత లకు 571/600 సాధించి జిల్లా,డివిజన్ స్థాయిలో రాణించినట్లు తెలిపారు. పరీక్ష హాజరైన విద్యార్థులలో 74 మంది విద్యార్థులకు 500 పైగా, 58 మంది విద్యార్థులకు 500 లోపు మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ కె.వి.బీ కృష్ణ రావు,పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఉజ్జని మంజుల , అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు. కృషిచేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు. సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేత**

అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా నగదు ప్రోత్సాహక బహుమతిని బుధవారం అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు 25 వేల రూపాయల నగదు ప్రోత్సహక బహుమతి, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు 15 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిని, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు 10వేల రూపాయల నగదు ప్రోత్సహక బహుమతిని అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మునుముందు విద్యలో గొప్పగా రాణించి దేశ సేవలో పాలుపంచుకోవాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఉజ్జని మంజుల, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలుగా షేక్ నబీబి

**చౌటుప్పల్,ఏప్రిల్ 29,క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మైనార్టీ మహిళా విభాగంలో పట్టణ కేంద్రానికి చెందిన షేక్ నబీబి జానీ బాబా ఎన్నికయ్యారు. మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ల సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన కో ఆప్షన్స్ సభ్యురాలు షేక్ నబీబి మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ కు, కౌన్సిలర్లకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందించి, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తానన్నారు.




## ఉచిత ఎంసెట్ కోచింగ్ కి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన దబ్బటి శేఖర్

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల ను దృష్టిలో ఉంచుకొని ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ విద్యార్థిని , విద్యార్థులకు ఎంసెట్ సంబంధించిన మెటీరియల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత ఎంసెట్ కోచింగ్ ఏర్పాటు చేసిన యు.మల్లేష్ కు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ చదువును కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి మీయొక్క లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని సమయాన్ని వృధా చేయకుండా చరవాణి కి దూరంగా ఉండాలని ఉచిత కోచింగ్ ఇచ్చిన అధ్యాపకులకు , తల్లిదండ్రులకు ఎంసెట్ లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యు. మల్లేష్ , అధ్యాపకులు మల్లయ్య , యు. గణేష్ , సనా, సురేఖ , శ్రావణ్ కుమార్, సిరి , విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దారుణానికి దారితీసిన అనుమానం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నల్లగొండ జిల్లా మర్రిగూడెం మండలం శివన్నగూడెం గ్రామానికి చెందిన నల్లబోతు నరసింహ(60), వసంత (52) వీరు బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి బీఎన్రెడ్డి నగర్ టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్య వసంత మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుందని అనుమానంతో బుధవారం నాడు ఉదయం ఐదున్నర సమయంలో ఆమెపై గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు. కొడుకు నల్లబోతు సైదులు నుండి సమాచారం అందుకొని వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఎస్సీ ఫలితాల్లో సెయింట్ ఫ్రాన్సిస్ (ఎస్ ఎఫ్ ఎస్) హై స్కూల్ ఘన విజయం

**మండల ఫస్ట్‌గా నిలిచిన కోవ్వూరి సాయి అశ్విత**

**600 మార్కులకు గాను 578 మార్కులు సాధించి రికార్డు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ నేలకొండపల్లి విద్యార్థులు 2025-2026 ఎస్ఎస్సీ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని కోవ్వూరి సాయి అశ్విత 600 మార్కులకు గాను 578 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం దక్కించుకుంది. సాయి అశ్విత సాధించిన ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు విద్యార్థిని తండ్రి ప్రసాద్ తన కుమార్తె విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరియు కృషి వల్లే ఈ ఫలితం సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జోసెఫ్ మాట్లాడుతూ, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల అంకితభావం వల్లే ప్రతి ఏడాది మంచి ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. మండల ఫస్ట్ సాధించిన సాయి అశ్వితను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**




**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్ :** బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తదనుగుణంగా పిల్లలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా దత్తత సహాయ వాణీ చైల్డ్ సేఫ్టీ.. సే టు నో డ్రగ్స్ కార్యక్రమాన్ని బొమ్మల రామారం కేజీబీవీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...బాలికలు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడకుండా వారి భవిష్యత్తుకు కావలసిన నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. తద్వారా జీవితంలో మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని తెలిపారు.బాలికలు తమ పూర్తిస్థాయి విద్య పూర్తయ్యేంత వరకు కేవలం చదువు పైన మాత్రమే శ్రద్ధ ఉండాలని సూచించారు. విద్యార్థుల హక్కులు, రక్షణ చట్టాలు మరియు బాలలపై జరిగే అన్యాయాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులు, అధ్యాపకులు వారికి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, డీఎస్పీ. శ్రీనివాస్ నాయుడు, బి ఆర్ బి కో- ఆర్డినేటర్ అనంత లక్ష్మీ, సిడిపిఓ శైలజ,తహసీల్దార్, కేజీబీవీ ఎస్ ఓ రమాదేవి, జిల్లా మహిళా సాధికారత టీం డీసీపీయూ,చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్**

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 29, క్రైమ్ మిర్రర్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ డిఎస్పీ ప్రభాకర్ రెడ్డి,జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, ఇంజనీరింగ్, రవాణా అధికారులతో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్,స్పీడ్ లిమిట్,సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు, హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. విజయవాడ, వరంగల్ హైవే పై ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ... అవసరం ఉన్నచోట స్పీడ్ లిమిట్ బోర్డ్స్, లైటింగ్,భారికేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఆర్ అండ్ బి అధికారి సరిత, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఎస్ఐని సత్కరించిన ఎస్పీ పవార్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో దాదాపు 36 సంవత్సరాలు పాటు, నిబద్ధతతో విధులు నిర్వహించి పదవివిరమణ పొందుతున్న ఎస్ఐ సైదులును, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ శాలువాను కప్పి, ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ఎస్ఐ సైదులు పోలీస్ శాఖలో 36 సంవత్సరాల పాటు నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో విధులు నిర్వర్తించారని అన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు, పోలీస్ శాఖకు ఆదర్శప్రాయంగా నిలిచాయని, తన విధుల పట్ల అంకితభావం, సహచరులతో సత్సంబంధాలు, ప్రజలతో స్నేహపూర్వక వ్యవహారం ఆయన ప్రత్యేకతని పేర్కొన్నారు.పదవి విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే, సేవాభావానికి కాదు. పోలీస్ కుటుంబంలో భాగంగా మీరు ఎప్పటికీ మా కుటుంబ సభ్యుడేనని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చినా మా దృష్టికి తీసుకువస్తే పోలీస్ శాఖ తరపున పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని జిల్లా ఎస్పీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు సిబ్బంది పాల్గొని, పదవివిరమణ పొందిన ఎస్ఐ సైదులుకు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ అరెస్టులు హేయమైన చర్య

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్**



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** ద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ మెంట్ కూడా చెల్లించలేని దుర్మార్గ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ ఎద్దేవా చేశాడు. చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలను చెల్లించకపోవడంతోటి కళాశాలల యజమాన్యాలు విద్యార్థులకు చదువు అయిపోయిన తర్వాత కూడా వారి సర్టిఫికెట్లను ఇవ్వకపోవడానికి నిరసనగా బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలల బందుకు పిలుపునివ్వడంతో బందులో పాల్గొనకుండా బుదవారం ఉదయం తెల్లవారుజామున పోలీసులు ఇండ్లలోకి వచ్చి మమ్ములను పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం చాలా దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటుతున్న ఇప్పటివరకు కూడా ఒక విద్యాశాఖ మంత్రిని కూడా నియమించుకోలేకపోవడం సిగ్గుచేటు అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను కళాశాల యజమాన్యాలకు చెల్లించాలని లేనిపక్షంలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో కరుణాకర్, వీరబాబు, నవీన్, కార్తీక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ ఎక్కడ కనిపించడం లేదు

**యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కడ కల్పించారు.?..ఫ్యూచర్ సిటీలో రైతులు కోల్పోయే భూములు అనేకం ఉన్నాయి**

**ప్రజా ఉద్యమాలను బలహీన పరిచి ప్రజా ఉద్యమాలపై నియంతృత్వం కోసం ముఖ్యమంత్రి అడుగులు**

**- ఎస్ వీరయ్య పార్టీ కేంద్ర కమిటి సభ్యులు**




**కందుకూరు, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్)** ఫ్యూచర్ సిటీ పేరుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేటలో పోలీస్ కమిషనరేట్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసమే ఫ్యూచర్ సిటీ అని ప్రకటించడం జరిగింది ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో చేసిన శంకుస్థాపనలో ఎంతమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు చెప్పలేదు ఫ్యూచర్ సిటీలో ఎంతమంది రైతులు భూములు కోల్పోతున్నారు చెప్పలేదు ఎంతమందికి ఫ్యూచర్ సిటీలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు స్పష్టత లేదు అని వారు అన్నారు. ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా పోలీస్ కమిషనరేట్ కు శంకుస్థాపన చేయడం మీద ఉన్న అత్యుత్సాహం ప్రజలకు రైతులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై లేదు అని ప్రజా ఉద్యమాలను బలహీన పరిచి విధానాలు నిరంకుశత్వాన్ని పెంచిపోషించడమే తప్ప మరొకటి కాదు అని వారు అన్నారు.అదేవిధంగా బిఆర్ఎస్ నాయకత్వం 25 సంవత్సరాల ఆత్మ అవలోకనంలో తేల్చుకున్నది ఏమిటి అని వారు ప్రశ్నించారు.మొదటి దఫాలో రాష్ట్ర సాధన కోసం పని చేసి రెండవ దఫాలో పాలకులుగా వ్యవహరించి జాతీయ స్థాయిలో ఆశలు పెంచుకున్నారు ఓడిపోయారు ప్రతిపక్ష పాత్ర దశకు వచ్చారు అని తెలంగాణ వస్తే సింగిల్ పాయింట్ ప్రోగ్రామ్ అమలు చేస్తామని 9:30 సంవత్సరాల కాలంలో మౌలిక సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఇంకా తెలంగాణ సెంటిమెంట్ లోనే ఉన్నారని వారు అన్నారు. తెలంగాణ ప్రజానీకం ప్రభుత్వ పనితనం చూస్తారు తప్ప సెంటిమెంటును కాదని వారు అన్నారు సంక్షేమ పథకాల అమలు చేయక ఒక్క రైతు బంధు మీదనే ఆధారపడటం వల్ల ఓటమి పాలయ్యారని కేజీ టు పీజీ ఉచిత విద్య దళితులకు మూడెకరాల భూమి ఖాళీ పోస్టుల భర్తీ నిరుద్యోగ భృతి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అమలు జరిపి ఉంటే ఇతర ప్రభుత్వాల కంటే భిన్నంగా బిఆర్ఎస్ ను ఆదరించే వారిని వారు అన్నారు. వాగ్దానాల అమలు లేదు ఒకవైపు ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్న లోపాలను సరిదిద్దుకోకపోగా జాతీయ పార్టీగా ఎదగాలని అత్యాశకు వెళ్లారని వారన్నారు. రాష్ట్రంలో మౌలిక సమస్యలు పరిష్కరించకపోగా బిజెపితో లాలూచీ కుస్తీ చేసుకునే ప్రయత్నం బిఆర్ఎస్ చేసిందని స్పష్టంగా బిజెపి వ్యతిరేక వైఖరిని ప్రదర్శించలేదని వారు అన్నారు. ప్రతిపక్షాన్ని పిరాయింపుల ద్వారా ప్రోత్సహించడం మరోవైపు నియంతృత్వం అహంభావం ఫలితంగా ఓడిపోవడం బిజెపి ఓటింగ్ పెరుగుదలకు కారణం అయ్యారని అదేవిధంగా బిజెపి బలపడడం కోసం టిఆర్ఎస్ బలహీన పడుతూ వస్తుందని ఇంత జరుగుతున్నా కెసిఆర్ ఇంకా తమకు ఓటు వేయకపోవడం ప్రజలదే తప్పు అని మాట్లాడడం అదేవిధంగా ఆత్మపరిశీలన లేకుండా ప్రతిపక్ష పాత్ర లేకుండా కనీసం అసెంబ్లీకి రాని ప్రతిపక్షనేతగా కెసిఆర్ మిగిలారని వారు అన్నారు. టిఆర్ఎస్ నాయకత్వంలో తమ ఓటమికి ఆత్మవిమర్శ బిజెపి పట్ల స్పష్టమైన వైఖరి ప్రజా సమస్యల పరిష్కారం అయ్యే దిశగా వారి పోరాటం ఉండాలని వీటిని బట్టి బిఆర్ఎస్ భవిష్యత్తు ఉంటుందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ 2026, 27 వార్షిక బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు నిధులు కేటాయించడంలో గతంలో బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ చిన్నచూపుతో ఉన్నాయని నిధులు తీసుకురావడంలో జిల్లా మంత్రులు ఎక్కడ కూడా ప్రయత్నం చేసినట్టు కనిపించిన దాఖలాలు లేవని వారు అన్నారు భవిష్యత్తులో సిపిఎం పోరుబాట ద్వారా వెలుగులోకి వచ్చిన సమస్యలపై ప్రజా ఉద్యమాలు బలోపేతం చేస్తామని వారు అన్నారు.వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి,జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, బొడ్డుపల్లి వెంకటేష్, ఎండి పాషా,బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు,ఎంఎ ఇక్బాల్, మద్దెపురం రాజు,గుండు వెంకటనర్సు, వనం ఉపేందర్, రాచకొండ రాములమ్మ, అవ్వారు రామేశ్వరి,గోషిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ చైర్మన్ ను నియామకంపై కాలయాపన తగదన్న గోపి రజక

**రజకులను కార్మికులుగా గుర్తించాలన్న సంగెం రమేష్**

**102 జీవోను అమలు చేయాలన్న నార్లగిరి కుమారస్వామి**



**వరంగల్, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 12 సం.లు కావస్తున్నా రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయకపోవడంతో రజకుల అభివృద్ధి కుంటుపడిందని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ ఆవేదన వ్యక్తంచేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ప్రభుత్వం అతిథి గృహంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, తెలంగాణ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య,ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి హాజరై మాట్లాడుతూ తక్షణమే రజక ఫెడరేషన్ చైర్మన్ ను ఏర్పాటు చేసి 15 మంది డైరెక్టర్లను నియమించి 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. కులవృత్తిదారుడు ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, 141 మున్సిపాలిటీల్లో అధునాతన ధోభీఘాట్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం 102 జీవో ద్వారా ప్రభుత్వ రంగ సంస్థల్లో దోభీ కాంట్రాక్టు రజకులకే కేటాయించాలని,45 సం.లు నిండిన వృత్తిదారుడికి ఫించన్ ఇవ్వాలని, కార్మికులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి జాలిగపు దుర్గయ్య,చెన్నరావుపేట పెద్దమనిషి చాపర్తి రాజు, ప్రధాన కార్యదర్శి ఉప్పుల వీరాస్వామి,అమినాబాద్ అధ్యక్షులు నీలగిరి రవి, పెద్దమనిషి దూదిగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మంలో జెండా ఆవిష్కరణ

**12 న టీజేఎస్ పార్టీ ప్లీనరీ విజయవంతం చేయాలి**

**జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ జన సమితి పార్టీ ఎనిమిదో ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిన్న ఖమ్మం జిల్లా కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ జన సమితి ఎనిమిదేళ్లుగా జనం పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ నిలదొక్కుకున్న పార్టీగా ఎదిగిందన్నారు.డబ్బు కేంద్రంగా మారిన ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కూడా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై గొంతెత్తిన పార్టీగా జన సమితి ప్రత్యేకతను చాటుకుందని అన్నారు. గత ఎనిమిదేళ్లుగా ఆదివాసీలు రైతులు నిరుద్యోగులు కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకొని ఉద్యమిస్తున్న పార్టీ తెలంగాణ జన సమితి అని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జంగినపల్లి రవి మాట్లాడుతూ మే 12న పార్టీ ప్లీనరీ నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ ఆ ప్లీనరీలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో టీజేఎస్ నగర నాయకులు దేవుళ్ళ నాగేశ్వరరావు టౌన్ నాయకులు దాచేపల్లి సంతోష్ ఆరింపుల లక్ష్మ ఆకారపు కోటేశ్వరరావు యశ్వంత్ నరసింహారావు రమేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభితం.. కోక్యాతండా

**కన్నులపండువగా కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ**

**వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కూసుమంచి మండలంలోని కోక్యాతండాలో బుధవారం ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభం, నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**మంత్రోచ్ఛారణలతో మారుమోగిన తండా**

ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో ఆయన పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు.




# పది ఫలితాలలో నారాయణ విద్యార్థుల విజయ దుందుభి

**స్టేట్ ర్యాంకులు 592,591 మార్కులు సాధించిన విద్యార్థులు**

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** బుదవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మిర్యాలగూడ పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 6,7 వ ర్యాంక్ అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ తెలిపారు. దుర్గా చరిత 592మార్కులు, ఐక్యా రెడ్డి 591 మార్కులు సాధించారని పరీక్ష రాసిన విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణతతో ఫలితాలు సాధించామని అన్నారు .ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు, పట్టణ పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సైదిరెడ్డి, ఏడి, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి ఫలితాల్లో 560 మార్కులు సాధించిన మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని నల్ల గేహాళశ్రీ



**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండ లం మొరిపిరాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు మాజీ విద్యాకమీటి చైర్మన్ కీ,, శే నల్ల కృష్ణ స్వామి కుమార్తె నల్ల గేహాళశ్రీ మోటకొండూరు మండలంలోని మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని బుధవారం రోజు వెల్లడించిన పదవ తరగతి ఫలితాల్లో గేహాళశ్రీ 560 మార్కులు సాధించింది.తన తండ్రి కలలు కన్న ఉన్నత విద్య అభ్యాసం కోసం కష్టపడి మంచి మార్కులు సాధించి తొలిమెట్టు ఎక్కిన గేహాళశ్రీను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు,పలువురు అభినందించారు.

# జనాభా గణన మొదటి బ్యాచ్ ముగింపు సమావేశం

**గృహ గణనలో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలి**

**తహసీల్దార్ కమలాకర్**



**క్రైమ్ మిర్రర్ , పాలకీడు:** పాలకవీడు మండలంలో నిర్వహించిన జనాభా గణన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం సమావేశం బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు జనాభా గణన కార్యక్రమంలో ప్రతి అంశాన్ని పూర్తిగా అర్థం చేసుకుని ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టే ఈ కీలక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా నిర్వహించిన ఫీల్డ్ ట్రైనింగ్ కార్యక్రమంపై ఉపాధ్యాయులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో, ఏఎస్ఓ విజయ , మాస్టర్ ట్రైనర్లు నల్ల శ్రీనివాసులు, షేక్ యూసుఫ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో నారాయణపురం మండలంలో బీటీ రోడ్లు ఏర్పాటు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్**



**సశీస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్):** 37 కోట్ల 35 లక్షల రూపాయల బిటి రోడ్ల మంజూరు.మండల వ్యాప్తంగా 25 కిలోమీటర్ల బీటీ రోడ్లు మంజూరు....13 కన్స్ట్రక్షన్ రూరల్ రోడ్లు మంజూరు.మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో బీటీ రోడ్లో ఏర్పాటు సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా 25 కిలోమీటర్ల 30 మీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి 37.35 లక్షల నిధులు మంజూరయ్యాయి. మండలంలోని సిఆర్ఆర్ విధుల కింద 13 రోడ్లు మంజూరయ్యాయి.మునుగోడును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న అభివృద్ధి ప్రదాత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు

# అర్జీ ఏదైనా.. పరిష్కారం పక్కా!

**మూడు నెలల్లోగా పెండింగ్ సమస్యలన్నీ క్లియర్**

**సాధాబైనామాలకు 45 రోజుల్లోనే విముక్తి**

**త్వరలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ**

**ఆరెంపుల క్లస్టర్ 'ప్రజాదర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గర్జన**





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజా ప్రభుత్వం ప్రజల ముంగిటకే వచ్చిందని, ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

**గడువులోగా పరిష్కారం.. అధికారులకు ఆదేశం**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "సాధారణ సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించాలని అధికారులకు సూచించాం. ఇక ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు గరిష్ఠంగా 3 నెలల గడువు విధిస్తున్నాం. ఈలోపు ప్రతి దరఖాస్తుకు ఒక స్పష్టమైన పరిష్కారం చూపడమే మా లక్ష్యం" అని ప్రకటించారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సాధాబైనామా సమస్యలను 45 రోజుల్లోనే కొలిక్కి తెస్తామని కీలక ప్రకటన చేశారు.

**పేదల సొంతింటి కల.. మా బాధ్యత**

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇళ్లు లేక ఇబ్బంది పడ్డ పేదలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తూ పారదర్శకత పాటిస్తున్నాం అని తెలిపారు. త్వరలోనే రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుడతామన్నారు. రూరల్ మండల పరిధిలోని 12 గ్రామాల్లో గత రెండున్నరేళ్లలో రూ.386 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.

**అన్నదాతకు వెన్నుదన్నుగా..**

రైతుల సంక్షేమంలో తమ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. రూ. 20,656 కోట్లతో 25 లక్షల మందికి రైతు రుణమాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ల కోసం వేచి చూస్తున్న అర్హులకు త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల చీఫ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

## ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ 1-5-2026 శుక్రవారం ఉ. గం.11-00 లకు రాజీవ్ స్మారక భవనము,చౌటుప్పల్ ప్రియమైన కార్మికులారా! మేడే శు భాకాంక్షలతో,మన తెలంగాణ రాష్ట్రంలో ఐ.ఎన్.టి.యు.సి కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికుల యొక్క ఆరోగ్యం, సాంఘీక భద్రత, సంక్షేమము, వేతనంతో కూడిన సెలవులు,పని గంటలు,బోనస్ చెల్లించుట,ఉద్యోగ భద్రత గురించి కార్మికుల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరించడంలో అగ్ర భాగంలో ఉన్నది. శ్రమ దోపిడి గురి అవుతున్న కార్మికులకు అండగా ఉన్నది,ఐ.ఎన్.టి.యు.సి.కార్మిక సంఘం. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు, ప్రపంచ కార్మికుల ఆశాజ్యోతి డా జి.సంజీవరెడ్డి, నిరంతరం కృషి చేయుచున్నారు. భారతదేశంలో కాకుండా,అంతర్జాతీయంగా ప్రపంచ కార్మికుల పక్షాన పోరాటం చేయుచూ ప్రపంచంలోనే ఐ.ఎన్.టి.యు.సి'ని అగ్రస్థాయిలోనే నిలిపారు.అదే విధంగా మన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘం ఐలోపేతానికి మన ప్రియతమనాయకులు మునుగోడు ముద్దుబిడ్డ కోమటిరెడ్డి రాజుగోపాల్ రెడ్డి శాసన సభ్యులు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయుచున్నారు.ఆల్ ఇండియా,ఐ.ఎన్.టి.యు.సి.ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ మరియు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచంద్రం,జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి నాయకత్వంలో సంఘటిత, అసంఘటిత రంగాలలో అనేక కార్మిక సంఘాల ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయుచున్నారు. ఈ సమావేశానికి జిల్లా ఐ.ఎన్.టి.యు.సి ముఖ్య నాయకులు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు హాజరగుచున్నారు.కావున కార్మిక సంఘాలు, అనుబంధ సంఘాలు, కార్మిక మేధావులు, కార్మిక నాయకులు మరియు కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయగలదని కోరుచున్నాము.కార్మిక బాంధవులు డాజి. సంజీవరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.సామకూర రాజయ్య,ఐ.యస్ .టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి,లందగరి భీమయ్య,ఐ.ఎన్.టి.యు.సి.భవన నిర్మాణం జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్,ఐ.యస్.టి.యు.సి.మండల అధ్యక్షులు,మేడే ఉత్సవాల నిర్వహణ కమిటీ,లగ్గోని వెంకటేశం గౌడ్ ఐ.ఎన్.టి.యు.సి. డివిజన్ అధ్యక్షులు,ముత్యాల గణేష్ కుమార్ ఐ.ఎన్.టి.యు.సి. మున్సిపల్ అధ్యక్షులుదొడి యాదగిరి,ఐ.ఎన్.టి.యు.సి.ట్రాన్స్పోర్టు అధ్యక్షులు,కంచర్ల జంగయ్య ఐ.యన్.టి.యు.సి, బ్లాక్ అధ్యక్షులు యం.డి. చాంద్ పాష,ఐ.యస్.టి.యు ప్రధాన కార్యదర్శి ప్రపంచ కార్మికులారా ఏకంకండి,మే డే ను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

# పదవ తరగతి పరీక్షా ఫలితాల నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు విన్నపం

**ఫలితం ఏదైనా బిడ్డలను అక్కున చేర్చుకోండి.. మార్కులు జీవితాన్ని శాసించలేవు!!**

**ఈ ఫలితాలు మీ జీవిత గమనాన్ని శాసించేవి కావు, మీ ప్రయాణంలో ఇదొక చిన్న మలుపు మాత్రమే**

**ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్)** :ఇటీవలి ఇంటర్మీడియట్ ఫలితాల తర్వాత కొన్ని నిండు ప్రాణాలు అర్ధాంతరంగా గాలిలో కలిసిపోవడం నన్ను తీవ్రంగా కలిచివేసిందని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. బుధవారం పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన నేపథ్యంలో గొల్ల జాన్ మాట్లాడుతూ మార్కులు తక్కువ వచ్చాయని లేదా విఫలమయ్యామని ప్రాణాలు తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు, అది మీ కుటుంబాలకు తీరని శోకాన్ని మాత్రమే మిగులుస్తుందని అన్నారు.ఓటమి అనేది గెలుపుకు తొలిమెట్టు కావాలే తప్ప, జీవితానికి ముగింపు కాకూడదని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు ఒక మనవి... మీ ఆశలను, అంచనాలను పిల్లలపై భారంగా మోపి వారిని ఒత్తిడికి గురిచేయకండి. ఫలితం ఏదైనా సరే, మీ పిల్లలను ప్రేమగా అక్కున చేర్చుకోండి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని అన్నారు. మార్కుల కంటే మీ పిల్లల ప్రాణం, వారి చిరునవ్వు మీకు అత్యంత ముఖ్యం. ఫలితాల తర్వాత పిల్లల ప్రవర్తనను నిశితంగా గమనించండి, వారు ఒంటరిగా ఉన్నా, మౌనంగా ఉన్నా వారి వెన్నంటి ఉండి ధైర్యం చెప్పండి. అవసరమైతే మీ పనులన్నీ పక్కన పెట్టి, ఒక రోజంతా వారితో గడిపి, వారి మనసులోని భయాన్ని పోగొట్టాలని తల్లిదండ్రులకు మనవి చేశారు. ఉపాధ్యాయులు కూడా ఈ సమయంలో విద్యార్థులతో సంభాషించి, ఫెయిల్యూర్ అనేది తాత్కాలికమేనని, భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు ఉంటాయని భరోసా కల్పించాలి. చదువులో వెనుకబడిన ఎందరో వ్యక్తులు పట్టుదలతో శ్రమించి నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి చేరుకున్నారన్న నిజాన్ని ఎవరూ మరువవద్దని తెలిపారు. పరీక్షల కంటే ప్రాణం గొప్పది, మీ వెనుక ఒక కుటుంబం ఉందని, మీ కోసం వారు తపిస్తున్నారని ఆలోచించండి. ఏ చిన్న ఆందోళన కలిగినా మీ తల్లిదండ్రులతో లేదా ఆత్మీయులతో పంచుకోండి. ప్రతికూల ఫలితాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొని ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా గొల్ల జాన్ కోరుకున్నారు.

# ఫెయిల్యూర్ అనేది తాత్కాలికమే... భవిష్యత్తులో మరెన్నో అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు

**ఫలితం ఏదైనా బిడ్డలను అక్కున చేర్చుకోండి.. పరీక్ష ఫలితాలు జీవితానికి ముగింపు కాదు..బాలానగర్ సీఐ**

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు బాలానగర్ పోలీసుల భరోసా..!**



**బాలానగర్, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణలో పదవ తరగతి పరీక్ష ఫలితాల సందడి.. విద్యార్థుల్లో ఒకవైపు ఉత్కంఠ, మరోవైపు ఆందోళన. ఈ క్రమంలో బాలానగర్ పోలీసులు రంగంలోకి దిగారు. "మార్కుల కంటే ప్రాణం ముఖ్యం" అంటూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు. పదో తరగతి ఫలితాల నేపథ్యంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. పరీక్షల్లో వచ్చే మార్కులు కేవలం ఒక అంకె మాత్రమేనని, అవి జీవితాన్ని శాసించలేవని ఆయన స్పష్టం చేశారు. ఫలితాలు ఎలా ఉన్నా ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు.ఫలితం ఏదైనా అది జీవితానికి ముగింపు కాదు.. తదుపరి విజయానికి మొదటి మెట్టు మాత్రమే" అని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. ఫలితాల తర్వాత పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురావద్దని, వారిని ఇతరులతో పోల్చి చిన్నబుచ్చవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. పిల్లలు మౌనంగా ఉన్నా లేదా ఒంటరిగా ఉండటానికి ప్రయత్నిస్తున్నా.. వెంటనే వారితో ప్రేమగా మాట్లాడి ధైర్యం కల్పించాలన్నారు.తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థులు లేదా ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు వెంటనే '100' కు కాల్ చేయాలని లేదా మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఓటమిని చూసి కుంగిపోవద్దు.. గెలుపును చూసి పొంగిపోవద్దు. రేపటి బంగారు భవిష్యత్తుకు మీ ప్రాణమే పునాది. సైబరాబాద్ పోలీసులు ఎల్లవేళలా మీకు అండగా ఉంటారని సీఐ నర్సింహా రాజు అన్నారు.


# రాజకీయ లబ్ధి కోసమే తండ్రి మనసు అంటూ డ్రామాలు : కప్పాటి పాండురంగారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** యజమానుల మెప్పు కోసం కన్న తండ్రి మనసు బాధపడుతుందంటూ మాట్లాడేవారు వాస్తవాలకు సమాధానం చెప్పాలని తెలంగాణ రాష్ట్రసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. సొంత బిడ్డ కవిత పార్టీ నుండి సస్పెండ్ చేసినప్పుడు, ఒక తండ్రిగా కేసీఆర్ కు కనీసం బాధ అనిపించలేదా? ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు తండ్రి మనసు ఎక్కడకు పోయింది? ?దుబాయ్‌లో ఉండే కొందరు కవితను అనరాని మాటలు అంటుంటే, సాక్షాత్తు తండ్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కి బాధ కలగలేదా? ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదు? కేవలం రాజకీయ కక్షతో కవిత 6 మాసాల పాటు తీహార్ జైల్లో పెట్టినప్పుడు, ఆ తండ్రి మనసు విలవిల లాడలేదెందుకు, నా మీద కుట్రలు జరుగుతున్నాయని కవిత స్వయంగా బిఆర్ఎస్ భవన్‌లోనే ఆవేదన వ్యక్తం చేసినప్పుడు, ఆ మాటలకు బాధ కలగలేదా? ?సొంత అల్లుడి ఫోన్‌నే ట్యాపింగ్ చేయించినప్పుడు, ఆ మామకు అల్లుడిపై కనీస నైతిక బాధ అనిపించలేదా? ?తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నప్పుడు, తన బిడ్డ గౌరవానికి భంగం కలుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు??ఇన్ని అవమానాలు, ఇన్ని కుట్రలు కళ్ళముందే జరుగుతున్నా, కనీసం స్పందించలేకపోతున్నానని ఎప్పుడైనా బాధపడ్డారా? రాజకీయ లబ్ధి కోసం ఇప్పుడు 'తండ్రి మనసు' అంటూ డ్రామాలు ఆడటం ఆపాలి. పైన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం బిఆర్ఎస్ నాయకులకు ఉందా?" అని కప్పాటి పాండురంగా రెడ్డి సవాల్ విసిరారు.

# కూకట్ పల్లి రామాలయం వద్ద 27 అడుగుల ఏకశిల శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపన మహోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి రామాలయం వద్ద 27 అడుగుల ఏకశిల శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజలచే విగ్రహమూర్తులకు క్షీరాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 440 ఏళ్ల చరిత్ర గల ఈ కూకట్ పల్లి రామాలయం వద్ద శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపనతో కూకట్ పల్లి దేదీప్యమానంగా వెలుగుతోందని, గ్రామస్తులు సహకారంతో ఈ కూకట్ పల్లి రామాలయాన్ని పునర్నిర్మించుకుని ఆ సీతారామ చంద్రులు ఆశీస్సులు పొందామని... ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పల్లెలు పాడిపంటలతో కళకళలాడుతూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవాలయము చైర్మన్ ఎన్. శ్రీనివాస్ రావు, (చిన్న తులసి) నియోజక వర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, పగుడలా శిరీష బాబురావు,, మహేశ్వరీ శ్రీహరి, మాజీ ఛైర్మన్స్, నాయకులూ , మహిళలు భారీగా పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో నాగార్జున విద్యార్థుల ప్రభంజనం





**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో నియోజకవర్గ స్థాయి ర్యాంకులు సాధించి మార్కుల ప్రభంజనం సృష్టించారు.నోముల శ్రీనిత 573, రంగు మహాలక్ష్మి 568 మార్కులు సాధించి టాపర్లుగా నిలువగా మరో 22 మంది విద్యార్థులు 500 పై చిలుకు మార్కులను సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.కాగా ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థిని విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయు ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న,మొహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,మొగుళ్ళ మధుసూదన్,సౌమ్య,ప్రియాంక, రాజేశ్వరి,నవ్య,హేమలత, సునీత,యాస్మిన్,స్వప్న, పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

ఎడిటోరియల్

8
గురువారం
30-4-2026

# సామాజిక చైతన్య స్ఫూర్తి.....శ్రీశ్రీ !


కవులు ఎల్లప్పుడూ సమాజాన్ని మేల్కొలుపుతూనే ఉంటారు. సమాజ రుగ్మతలను ప్రశ్నిస్తూనే ఉంటారు. ప్రజలను చైతన్యం చేస్తూనే ఉంటారు. ఇలా ఎందరో తమ రచనల ద్వారా...సమాజహితం కోసం కవిత్వాన్ని రాస్తూ వస్తున్నారు. కాలమేదైనా తమకు అనుభవంలోకి వచ్చిన విషయాలను గమనించి వారు ఆయా కాలాల్లో ప్రజా చైతన్య దీపికలుగా వెలుగొందారు. అలాంటి వారిలో శ్రీరంగం శ్రీనివాసరావు ముందుంటారు. ఆయననే మనం శ్రీశ్రీగా పిలుచుకుంటాం. పాడవోయి భారతీయుడా అని శ్రీశ్రీ రాసిన ఓ సినిమా పాటలో స్వాతంత్ర్యం వచ్చెనని, సభలో పెట్టి, సంబరపడిపోకు అంటారు. అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు.. నిరుద్యోగ సమస్య ఇలా అన్నింటిని కలగలిపి రాసిన ఆ పాట నేటికి స్ఫూర్తి దాయకం. నిజంగా నేటికీ అది నిత్య నూతనం. కాలం మారింది. పాలకులు మారారు. కానీ పరిస్థితులు మారలేదు. ఇవన్నీ కూడా ముందే ఊహించి రాసిన మహాస్రష్ట మన శ్రీశ్రీ. తొలినాళ్లలో సంప్రదాయ ఛందస్సుతో భక్తి గీతాలు రాసినా, వెండితెరపై భావుకత పండించే సినీ గీతాలు రచించినా.. ఆయన అసలు సిసలు రూపం మాత్రం సామాజిక చైతన్యం లోనే ఆవిష్కృతమైంది. తాను జీవించిన కాలం నాటి సమాజ అవసరాలకు, మార్పులకు అనుగుణంగా స్పందిస్తూ, తన కలాన్ని అభ్యుదయ పదం వైపు మళ్ళించిన తీరు సాటిలేనిది. మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు, అందరి ప్రీతిపాత్రమైన 'శ్రీ శ్రీ' జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం. 1910 ఏప్రిల్ 30న విశాఖపట్నంలో జన్మించిన శ్రీ శ్రీ, తన అక్షరాలతో తెలుగు సాహిత్యానికి కొత్త దిశను చూపించిన విప్లవ కవి, హేతువాది, అభ్యుదయవాది. ఆయన రచనలు సామాన్యుడి జీవన సమస్యలను, సమాజంలోని అసమానతలను, అణచివేతలను ప్రతిబింబించి, చైతన్యాన్ని రగిల్చాయి. శ్రీ శ్రీ సాహిత్యం తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి, సామాన్యుడి భాషలో, సమాజ సమస్యలను చర్చించే అభ్యుదయ కవిత్వానికి శ్రీ శ్రీ బాటలు వేశారు. ఆయన అత్యంత ప్రసిద్ధ రచన మహాప్రస్థానం (1950) తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచింది. మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది! పదండి ముందుకు, పదండి త్రోసుకు! అంటూ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరిచే ఈ కవితా సంపుటి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహాప్రస్థానానికి ముందు, మహాప్రస్థానానికి తర్వాత' అని విభజించేలా చేసింది. శ్రీ శ్రీ కేవలం కవిగా మాత్రమే కాక, తెలుగు సినిమా పాటల రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. అల్లూరి సీతారామరాజు సినిమాలో తెలుగు వీర లేవరా, దీక్ష బూని సాగర అనే పాట తెలుగు సినిమా పాటకు జాతీయ స్థాయి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. ప్రాస, శ్లేష, అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీ శ్రీ మేటి. ఆయన పాటలు సందర్భానుసారంగా ఆలోచనను రేకెత్తించేలా ఉంటాయి. శ్రీ శ్రీ ఒక హేతువాది, నాస్తికుడు, అభ్యుదయ వాది. ఆయన అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా సామాజిక మార్పుకు కృషి చేశారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున ప్రచారం చేసిన శ్రీ శ్రీ, 1969లో తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాదాన్ని సమర్థిస్తూ ప్రదర్శనలు చేశారు. వ్యక్తికి బహువచనం శక్తి అనే

ఆయన వాక్యం సమాజంలో చైతన్యాన్ని నింపింది. రాజవీధుల్లో, పండితుల చర్చాగోష్ఠుల్లో, రాజదర్బారుల్లో మాత్రమే వెలుగొందిన తెలుగు సాహిత్యాన్ని సామాన్యుడి చెంతకు తీసుకొచ్చిన మహాకవి శ్రీ శ్రీ అని చెప్పనక్కర్లేదు. నాదొక స్వర్గం! అనర్గళం, అనితర సాధ్యం, నా మార్గం! అంటూ ఆయన చాటిన ఆత్మవిశ్వాసం, తెలుగు జనాన్ని చైతన్యవంతులను చేస్తోంది. ఆయన కవితలు పరుగులు పెడతాయి, సూదుల్లా గుచ్చుకుంటాయి, ఆలోచనను రేకెత్తిస్తాయి. ఆయన సాహిత్య ప్రస్థానాన్ని, బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రముఖ సినీ కవి వేటూరి శ్రీశ్రీ పుట్టుకతో మనిషి, వృద్ధాప్యంలో మహర్షి, మధ్యలోనే కవి, ఎప్పటికీ ప్రవక్త అన్న వేటూరి మాటలు శ్రీశ్రీ జీవిత కాలక్రమానికి నిలువుటద్దం. సాహితీ లోకంలో ఎన్నో మార్పుల గాలులు వీయవచ్చు, సిద్ధాంతాల తుఫానులు చెలరేగవచ్చు, కానీ శ్రీశ్రీ అనే మహాకవి సష్టించిన అభ్యుదయ భావజాలం అనే సంతకాన్ని ఏ గాలీ చెరిపేయలేదని, దానికి కాలమే కాపలాగా నిలుస్తుందని గుర్తించాలి. శ్రీశ్రీ దృష్టిలో కవిత్వం అంటే కేవలం పదాల పొందిక కాదు. అది ఒక సామాజిక బాధ్యత. కవితా ఓ కవితా! నీ వెలుగుల వెంట పరుగెత్తుతా!' అని పాడుకున్నా, ఆ వెలుగును ఆయన సామాన్యుడి గుడిసెలో వెతకడానికే ప్రయత్నించారు. భావ కవిత్వపు సుకుమారత్వం నుండి 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది' అనే గర్జన వైపు సాగిన ఆయన ప్రయాణం ఒక చారిత్రక అవసరం. 'కాయకష్టం చేసేవాడికి, చెమట చుక్కలు చిందించేవాడికి నా కవిత్వం అంకితం' అని ప్రకటించి నప్పుడు, ఆయన కేవలం ఒక కవిగా కాకుండా సామాజిక విప్లవకారుడిగా అవతరించారు. కుల మతాల చట్రంలో ఇరుక్కుపోయిన సమాజానికి ఆయన అక్షరాలు ఒక శస్త్రచికిత్స వంటివి. 'జగన్నాథ రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తున్నాయ్ పతితులార భ్రష్టులార బాధాసర్పదష్టులార' అంటూ ఆయన ఇచ్చిన పిలుపు సామాన్యుడి గుండెల్లో ఒక ధైర్యాన్ని నింపింది. ఒక కవిగా ఆయన తన సౌందర్యారాధనను కూడా శ్రమలో వెతుక్కున్నారు. అందుకే శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు అంటూ శ్రామికుడి చెమట చుక్కలో ప్రపంచాన్ని చూశారు. అలాగే యువతను చైతన్య పరచడంలో శ్రీశ్రీ శైలి అనన్యం. సోమరితనాన్ని నిరసిస్తూ ఆయన చేసిన హెచ్చరిక ఇప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. ఎముకలు కుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి.. నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా రారండి! అని పిలుపునిచ్చినప్పుడు, ఆయనలోని ప్రవక్త స్పష్టంగా కనిపిస్తారు. గాలి ఎటు వీచినా, కాలం ఎటు మళ్లినా తన నిబద్ధతను మార్చుకోని ఆ అక్షర యోధుడు, నిప్పులు కురిపించే కన్నులతోనే వెన్నెల లాంటి స్వచ్ఛమైన అభ్యుదయాన్ని కలగన్నారు. కాలం మారుతున్నా, లోకం కొత్త పుంతలు తొక్కుతున్నా, తెలుగువాడి గుండె చప్పుడై వినిపించే శ్రీశ్రీ సంతకం అక్షర సత్యమై నిలిచి ఉంటుంది. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అని ప్రకటించిన ఆ మహనీయుడు, తన రచనల ద్వారా సామాన్యుడికి ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు.

# శాకాహారం జం మాంసాహారం - మీ పళ్ళెంలో ఆరోగ్యం ఉందా?

**మానవ పరిణామ క్రమంలో ఆహారం అనేది కేవలం ఆకలి తీర్చుకునే సాధనం మాత్రమే కాదు. అది ఒక సంస్కృతికి చిహ్నం, ఒక సంప్రదాయానికి వారసత్వం, అంతకుమించి ఒక వ్యక్తిత్వానికి అద్దం పట్టే మాధ్యమం. నేటి ఆధునిక కాలంలో, టెక్నాలజీ ఎంత పెరిగినా మనిషిని నిత్యం వేధించే ప్రశ్న ఒకటి ఉంది.శాకాహారం శ్రేష్ఠమా? మాంసాహారం మేలైనదా? ఈ చర్చ డైనింగ్ టేబుల్స్ దగ్గర మొదలై, సోషల్ మీడియా వేదికల మీదుగా సైంటిఫిక్ ల్యాబ్‌ల వరకు సాగుతూనే ఉంది. దీనికి మతపరమైన, భావోద్వేగపరమైన రంగులు పులుముకున్నప్పటికీ, ఒక విజ్ఞానవంతుడిగా మనం ఆరోగ్య శాస్త్రం (Health Science) ఏం చెబుతుందో నిష్పాక్షికంగా విశ్లేషించుకోవాలి.**

భారతదేశం విభిన్నత్వానికి నిలయం. ఇక్కడ దాదాపు 38 కోట్ల మంది శాకాహారులు ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక శాకాహార జనాభా కలిగిన దేశం మనదే. అయితే, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల నుంచి మెట్రో నగరాల వరకు మాంసాహార ప్రియుల సంఖ్య కూడా తక్కువేమీ కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ), హార్వర్డ్ మెడికల్ స్కూల్, మరియు భారత వైద్య పరిశోధనా మండలి (×జవీ=) వంటి దిగ్గజ సంస్థలు ఈ ఆహారపు అలవాట్లపై దశాబ్దాలుగా పరిశోధనలు చేస్తున్నాయి. ఆ పరిశోధనల సారాంశాన్ని, మన జీవనశైలికి అన్వయించుకుంటూ సాగే ఒక ఆసక్తికరమైన ప్రయాణం ఇది.శాకాహారం అంటే చాలామంది కేవలం పప్పు, అన్నం లేదా కూరలు అనుకుంటారు. కానీ అది ఒక విశాలమైన ఆహార ప్రపంచం. పండ్లు, ఆకుకూరలు, వివిధ రకాల గింజలు, చిరుధాన్యాలు, పాల ఉత్పత్తులు ఇలా ప్రకృతి ఒడిలో లభించే ప్రతిదీ ఇందులో భాగమే. శాస్త్రీయ దృక్పథంతో చూస్తే, శాకాహారం తీసుకునే వ్యక్తులకు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం 25--30 శాతం తక్కువగా ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి.దీనికి ప్రధాన కారణం శాకాహారంలో ఉండే ఫైబర్ (పీచు పదార్థం). మాంసాహారంలో లేని ఈ అద్భుత శక్తి శాకాహారంలో పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రించడమే కాకుండా, రక్తపోటును అదుపులో ఉంచుతుంది. తాజా అధ్యయనాల ప్రకారం, శాకాహార జీవనశైలిని పాటించేవారిలో టైప్-2 మధుమేహం వచ్చే ముప్పు 23% తగ్గుతుంది. మన శరీరంలోని రెండవ మెదడు అని పిలువబడే పేగు (+బ్) ఆరోగ్యం విషయంలో శాకాహారం ఒక వరప్రదాయిని. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలను నిర్మూలించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.ఆహారమే ఔషధం కావాలి, ఔషధమే ఆహారం కాకూడదు ఈ ప్రసిద్ధ హిప్పోక్రటీస్ వాక్కు శాకాహార జీవనానికి అతికినట్లు సరిపోతుంది. మరోవైపు, మాంసాహారాన్ని కేవలం రుచి కోసమే తింటారని అనుకోవడం పొరపాటు. శరీర నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ ప్రొటీన్ (జశీఎజూశ్రీవీవ ూతీశీవఊఅ) మాంసాహారంలో సహజంగా దొరుకుతుంది. మనం తినే చికెన్, చేపలు లేదా గుడ్లలో శరీరానికి అవసరమైన అన్ని రకాల అమైనో యాసిడ్లు సరైన నిష్పత్తిలో ఉంటాయి. ముఖ్యంగా ఎదుగుతున్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, కండర పుష్టి కావాలనుకునే క్రీడాకారులకు మాంసాహారం ఒక శక్తివంతమైన ఇంధనం.విటమిన్ దీ12 విషయంలో మాంసాహారానికి తిరుగులేదు. ఇది సహజంగా కేవలం జంతు ఉత్పత్తులలోనే లభిస్తుంది. నరాల ఆరోగ్యం, మెదడు పనితీరు, మరియు ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఈ విటమిన్ అత్యవసరం. శాకాహారుల్లో తరచుగా కనిపించే రక్తహీనత (ూఅవవఎఱ) సమస్యను ఎదుర్కోవడానికి మాంసాహారంలోని 'హేమ్ ఐరన్' (ఎవఎవ ×తీశీఅ) ఎంతో వేగంగా శరీరంలోకి ఇంకుతుంది. చేపలలో ఉండే 'ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు' గుండెకు రక్షణ కవచంలా పనిచేస్తాయి.ఒకసారి క్లుప్తంగా రెండింటి బలాబలాలను చుస్తే , శాకాహారంలో పప్పులు మరియు



**ముఖ్యంగా 'రెడ్ మీట్' (గొడ్డు, మేక మాంసం) మరియు 'ప్రాసెస్డ్ మీట్' (సలామి, సాసేజ్, బేకన్) అధికంగా తీసుకోవడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2015లోనే హెచ్చరించింది. వీటిని "గ్రూప్ 1 కార్సినోజెన్"గా వర్గీకరించారు.**

వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు.ఇక్కడ మనం ఒక సున్నితమైన విషయాన్ని చర్చించాలి. మాంసాహారం అనగానే అన్నీ మంచివి కావు. ముఖ్యంగా 'రెడ్ మీట్' (గొడ్డు, మేక మాంసం) మరియు 'ప్రాసెస్డ్ మీట్' (సలామి, సాసేజ్, బేకన్) అధికంగా తీసుకోవడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2015లోనే హెచ్చరించింది. వీటిని "గ్రూప్ 1 కార్సినోజెన్"గా వర్గీకరించారు.

అయితే, వైట్ మీట్ (చికెన్), చేపల విషయంలో ఈ ముప్పు చాలా తక్కువ.మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా డాక్టర్లు సిఫార్సు చేసే "మెడిటేరేనియన్ డైట్" ఒక అద్భుతమైన సమతుల్యత. ఇందులో పండ్లు, కూరగాయలతో పాటు చేపలు ఉంటాయి, కానీ ఎర్ర మాంసం చాలా తక్కువగా ఉంటుంది. అంటే, ఆరోగ్యం అనేది ఏ ఒక్క ఆహార విభాగంలోనూ లేదు, అది మనం సోయా ద్వారా ప్రోటీన్ లభిస్తుంది, అయితే మాంసాహారం సంపూర్ణ ప్రోటీన్ మరియు విటమిన్ దీ12ను పుష్కలంగా అందిస్తుంది. శాకాహారంలోని అధిక పీచు పదార్థం (ఖీఱఎవతీ) జీర్ణక్రియకు మరియు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తూ, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. మాంసాహారంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, దానిని మితంగా తీసుకోవడం ఆరోగ్యకరం. శాకాహారులు దీ12 లోపం తలెత్తకుండా సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా సమతుల్య పోషణను పొందవచ్చు. మొత్తానికి, సరైన ఆహార నియమాలతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుంటూ చేసుకునే సమతుల్యతలో ఉంది.మన ప్రాచీన ఆయుర్వేద శాస్త్రం ఆహారాన్ని త్రిగుణాల (సత్వ, రజో, తమో) ఆధారంగా విభజించింది. శాకాహారం మనసును ప్రశాంతంగా, సాత్వికంగా ఉంచుతుందని చెబుతుంది. ఆధునిక పరిశోధనలు కూడా దీన్ని ధృవీకరిస్తున్నాయి. శాకాహారంలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆసిడ్ శరీరంలో సెరోటోనిన్ (హ్యాపీ హార్మోన్) ఉత్పత్తిని పెంచుతుంది.అదే సమయంలో, చేపలలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు డిప్రెషన్ (నిరాశ) వంటి మానసిక సమస్యలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిరూపితమైంది. అంటే, శరీర ఆరోగ్యానికే కాదు, మానసిక ఉల్లాసానికి కూడా రెండు రకాల ఆహారాలు తమదైన శైలిలో తోడ్పడుతున్నాయి.మనం ఏం తింటున్నామనేది కేవలం మన వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, మన భూగ్రహ ఆరోగ్యానికి కూడా ముడిపడి ఉంది. పర్యావరణ గణాంకాల ప్రకారం, ఒక కిలో గొడ్డు మాంసం ఉత్పత్తికి దాదాపు 15,000 లీటర్ల నీరు ఖర్చవుతుంది.అదే ఒక కిలో గోధుమల ఉత్పత్తికి కేవలం 1,500 లీటర్ల నీరు సరిపోతుంది.మాంసం ఉత్పత్తి వల్ల వాతావరణంలోకి విడుదలయ్యే గ్రీన్ హౌస్ వాయువులు భూతాపాన్ని పెంచుతున్నాయి. అందుకే, పర్యావరణ ప్రేమికులు వీగనిజం లేదా శాకాహారం వైపు మొగ్గు చూపుతున్నారు. మనం తీసుకునే ఒక్కో ముద్ద వెనుక ఎంత ప్రకృతి వనరు ఖర్చవుతుందో ఆలోచించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

ఈ చర్చలో మనం తరచుగా మర్చిపోయే అంశం ఒకటుంది. శాకాహారం జం మాంసాహారం కంటే ప్రమాదకరమైనది "ప్రాసెస్డ్ మరియు జంక్ ఫుడ్". ఒక వ్యక్తి శాకాహారి అయి ఉండి, నిత్యం మైదా పిండితో చేసిన బిస్కెట్లు, చిప్స్, అధిక పంచదార ఉన్న పానీయాలు తాగుతుంటే అతను ఆరోగ్యవంతుడు కాలేడు. అలాగే మాంసాహారి అయి ఉండి, నూనెలో వేయించిన ఫ్రైలు, బర్గర్లు తింటే గుండె జబ్బులు గ్యారెంటీ.అసలైన ఆరోగ్యం సహజత్వంలో ఉంది. పొలాల నుంచి నేరుగా పళ్ళెంలోకి వచ్చే ఆహారం ఏదైనా అది అమృతమే. ఫ్యాక్టరీల నుంచి ప్యాకెట్లలో వచ్చే ఆహారం ఏదైనా అది విషతుల్యమే.చివరగా చెప్పేదేమిటంటే, ఒకే రకమైన ఆహారం అందరికీ సరిపోదు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు కావాల్సిన క్యాలరీలు, పొలంలో పనిచేసే రైతుకు కావాల్సిన శక్తి ఒకటి కాదు. క్రీడాకారుడి ప్రొటీన్ అవసరాలు వేరు, విశ్రాంతి తీసుకునే వృద్ధుడి అవసరాలు వేరు.మీరు శాకాహారులైతే, కేవలం అన్నం, కూరతో సరిపెట్టకుండా బాదం, వాల్‌నట్స్, పప్పు ధాన్యాలు, పాలు తప్పనిసరిగా తీసుకోండి. దీ12 లోపం రాకుండా జాగ్రత్త పడండి.మీరు మాంసాహారులైతే ఎర్ర మాంసాన్ని పక్కన పెట్టి చేపలు, చికెన్‌కు ప్రాధాన్యత ఇవ్వండి. మాంసంతో పాటు అధికంగా కూరగాయలు, పండ్లు తింటేనే ఆ మాంసం సరిగ్గా జీర్ణమవుతుంది. మితమైన, సరైన ఆహారమే యోగానికి, ఆరోగ్యానికి మూలం. ఆహారం ఏదైనా, అది ఆనందంగా, కృతజ్ఞతతో, మితంగా తీసుకున్నప్పుడు అది మన శరీరానికి శక్తినిస్తుంది. మన సంప్రదాయంలో ఉన్న 'మిత్'లను పక్కన పెట్టి, సైన్స్ ను అక్కున చేర్చుకుని, సమతుల్యమైన పళ్ళెంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాకారం చేసుకుందాం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# రాష్ట్రంలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

హైదరాబాద్,ఏప్రిల్ 29: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623, వివిధ సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు నడుస్తున్నాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 6,500 లారీలను సిద్ధం చేశారు. ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరింది. ధాన్యం నిల్వ కోసం ముందస్తుగా 20 కోట్ల గన్నీ సంచులను సిద్ధంగా ఉంచారు. ఇప్పటివరకు రూ. 2,031 కోట్ల విలువైన 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. రైతులకు ఇప్పటికే రూ. 323 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. 3.46 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయడం ద్వారా 64,779 మంది రైతులకు లబ్ధి చేకూరింది. అలాగే, 30,220 మెట్రిక్ టన్నుల సెనగ కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యిందని అన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ యాసంగి సీజన్‌లో మొత్తం 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించేందుకు నిరుటి కంటే ఈసారి కేంద్రాల సంఖ్యను పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదించిన 8,525 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623 కేంద్రాలు, సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు, ఇతర సహకార సంస్థల ద్వారా 353 కేంద్రాలు పని చేస్తున్నాయి. అన్ని జిల్లాల్లో దాదాపు 43,000 మంది శిక్షణ పొందిన సిబ్బంది కొనుగోళ్లలో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు మంగళవారం నాటికి సుమారు 8.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తయింది. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యంలో దొడ్డు, సన్న రకాలుగా విభజించి సేకరణ కొనసాగుతోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 6,500 లారీలను అందుబాటులో ఉంచారు.

# గల్లీ, ఢిల్లీ రాజకీయాలు తెలిసిన పార్టీ టిడిపి

టీడీపీ కేంద్ర కార్యాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమం ముగింపు వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. తెలుగువారికి గౌరవం తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తెలుగు జాతిని ప్రపంచ పటంలో పెట్టిన వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అని వివరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటమే టీడీపీ బలం అని అభివర్ణించారు. తనకు ఇచ్చిన పదవితో బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. ఒక్కడినే చేస్తాననే అహంకారం తనకు లేదని.. అందరం కలిసి పని చేద్దామని కేడర్‌కు పిలుపునిచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి లోకేశ్ వివరించారు. కార్యకర్తల కష్టం వల్లే మనమంతా ఇక్కడ ఉన్నామని స్పష్టం చేశారు.యువగళం పాద యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకున్నానని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ గుర్తు చేసుకున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ.. ప్రజా సమస్యలపై పోరాడామన్నారు. ఓడినప్పుడు వెనక్కి తగ్గలేదు.. అలాగని గెలిచామని కాలర్ ఎగురవేయలేదని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో నరకం అనుభవించాం.. ఎన్నో కష్టాలు పడ్డామని నాటి విషయాలను ఈ సందర్భంగా లోకేశ్ ప్రస్తావించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు పెట్టినా భయపడకుండా పోరాడిన కార్యకర్తలే తనకు స్ఫూర్తి అని చెప్పారు. వైకాపా పాలనలో ఐదేళ్లపాటు తెదేపా శ్రేణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీ నేతలపై అనేక కేసులు పెట్టి వేధించారని గుర్తుచేశారు. మంగళగిరిలో తెదేపా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.